# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**పత్రికా ప్రకటన.** **తేదీ.21.08.2025.**

## <u>హత్య కేసులో నిందితునికి “జీవిత ఖైదు " మరియు జరిమానా విధించిన న్యాయస్థానం.</u>

ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలోని గవర్నర్ పేట పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైం.నెంబర్ 35/2024 సెక్షన్ 302 IPC కేసులో నిందితుడైన కడప జిల్లా కు చెందిన ఆళ్ళ విజయ శంకర్ (34 సం.) పై నేరం ఋజువైనందున ది.**21.08.2025** వ తేదీన గౌరవనీయులైన మహిళా సెషన్స్ కోర్ట్ జడ్జ్ శ్రీమతి జి.రాజేశ్వరి గారు నిందితునికి జీవిత ఖైదు మరియు రూ.1000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేస్ కు సంబంధించి ఫిర్యాది ది.**20.02.2024** తేదిన రాత్రి ఫంక్షన్ కు వెళ్లి వస్తున్న సమయంలో లెనిన్ సెంటర్ పార్క్ వద్దకు వచ్చేసరికి ఒక మహిళ అరుపులు విని తన మిత్రులతో కలిసి పార్క్ లోనికి వెళ్లి చూసే సరికి సదరు మహిళ కింద పడి ఉన్నట్లు, ముద్దాయి పక్కనే ఉన్నట్లు, పట్టుకోవడానికి ప్రయత్నం చేయగా పారిపోయినట్లు వెంటనే సదరు మహిళను 108లో ఆసుపత్రికి పంపగా చనిపోయినట్లు ఇచ్చిన ఫిర్యాదుపై క్రైం.నెంబర్ 35/2024 సెక్షన్ 302 I.P.C గా కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు.

అప్పటి గవర్నర్ పేట ఇన్స్పెక్టర్ శ్రీ డి.వి.రమణ గారు సదరు సంఘటనపై దర్యాప్తు చేయగా మృతురాలు గొల్లపూడి దుర్గమ్మ (70 సం) గత 15 సంవత్సరాలుగా గవర్నర్ పేట పరిధిలోని లెనిన్ సెంటర్ సమీపంలోని పార్క్ లో నివసిస్తూ చుట్టుపక్కల కూలిపనులు చేసుకుంటూ జీవిస్తున్నట్లు మరియు కడప జిల్లాకు చెందిన ముద్దాయి ఆళ్ళ విజయ్ శంకర్ భార్య పిల్లలను వదిలేసి విజయవాడలో తిరుగుతూ జీవిస్తున్నట్లు ఈ క్రమంలో ది.**20.02.2024** తేదిన రాత్రి 09 గంటల సమయంలో మృతురాలి వద్దకు వచ్చి డబ్బులు అడిగినట్లు ఇవ్వను అని చెప్పడంతో చుట్టుపక్కల వారు అరిచి అతన్ని అక్కడ నుండి పంపించేసినట్లు, అనంతరం రాత్రి 12.00 గంటల ప్రాంతంలో మళ్ళీ వచ్చి ఆమెను కొట్టి డబ్బులు లాకోవడానికి ప్రయత్నించగా ఆ దెబ్బలకు తాళలేక చనిపోయినట్లు దర్యాప్తులో తేలడంతో ఇన్స్పెక్టర్ శ్రీ డి.వి.రమణ గారు వారి సిబ్బందితో

కలిసి ది. **22.02.2024** తెదిన ముద్దాయిని అదుపులోనికి తీసుకుని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపెట్టడం జరిగింది. అనంతరం చార్జ్ షీట్ వేయడం జరిగింది.

విచారణ అనంతరం పైన తెలిపిన కేసులో నిందితుడైన కడప జిల్లా కు చెందిన ఆళ్ళ విజయ శంకర్ (34 సం.) పై నేరం ఋజువైనందున ది.**21.08.2025** వ తేదీన గౌరవనీయులైన మహిళా సెషన్స్ కోర్ట్ జడ్జ్ శ్రీమతి జి. రాజేశ్వరి గారు నిందితునికి జీవిత ఖైదు మరియు రూ.1000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి ఎం. జ్ఞానాంబ గారు, సి.యమ్.ఎస్. ఇన్స్పెక్టర్ శ్రీ జగదీశ్వర రావు గారు, ప్రస్తుత గవర్నర్ పేట ఇన్స్పెక్టర్ శ్రీ అడపా నాగ మురళి గారు, సి.యమ్.ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 11 మంది సాక్షులను విచారించడం జరిగింది.

-- XX --